# వైతరణిలో బంగారు ఇసుక

మర్త్యుల్లో మార్కండేయస్వామి ఎలా లొంగలేదో యముడికి, అలా లొంగలేదు ఆ దంపతులు ఇద్దరూ పురపాలక సంఘంవారికి. ఎక్కడెక్కడున్న పూరి గుడిసెల్ని, పుట్ట గొడుగుల్ని ఎక్కడీసి కనుక్కని ఊడలాగి, పట్నంలో మఱి ఛండాలము లేకుండా చేయాలని ఆ పురపాలక సంఘం వారి సంకల్పము. అయితే ప్రజలలో వ్యుత్పన్నమయ్యే దురాక్రమణ బుద్ధి నెవరు మాన్పగలరు? అంతే కాకుండా ఇంద్ర ధనుస్సును మోసేవి "శిలీంధ్రామ్" పుట్టగొడుగు లేనట! మఱి చెప్పన్న ఓర్పు పూరి గుడిసెల్లో పుట్టి పెరిగే వాళ్ళదని ప్రతీతి! అలాంటప్పుడు ఆ రెంటినీ ఊడ పీకడం బ్రహ్మతరంగాదు. ఒకటి పీకనుబట్టి ఎదిగినా, వఱొకటి పెంట కుప్పను బలిసినా! ఇక్కడ గుడిసె పీకేస్తే మఱొకచోట కనిపెంచుతారు ఆ దంపతులు ఖాళీగావున్న చోటు అక్రమించుకుంటూ!

కాస్తంత ఊపిరి చలగా పీల్చుకోవచ్చు అని పౌరులు తలపోసేసరికి అక్కడే ప్రత్యక్షము వాళ్లిద్దరూ ఒకచేట, ఒక కుండ పెంకు, ఒక పాత చీపురూ పుచ్చుకు. "ఎక్కణ్ణుంచి అఱ్ఱా! వచ్చేరు" అనే సరికి "ఆ మురుగుకాల్వ ఊడ్చి తెచ్చాము ఈ మురుగుకాల్వ ఊడ్చి తెచ్చాము పాడిబంద, దాన్ని అంతా కడిగి బంగారం చెయ్యాతి యింకొమేం! ఇది మా వృత్తి!" అని చతికిలబడేవారు ఏకాడో ఓకాడ! వాళ్లను మఱి కదపడానికి పెనుభూతమైనా రావాలి పెద్దపులైనా రావాలి. మనిషి అయినవాడు కదపలేడు.

అయినా లోకంలో వృత్తులెన్నైనా వుంటాయి కాని అలాంటి వృత్తి నేను చూడలేదు. ఇంతకూ వాళ్ళకో తార్కికం లేకపోలేదు. "చేట పిల్లకితలా వుండగా వుసెతాము. చేట మన బూడిదమీద బోర్లింపబడుతుంది. ఈ జగత్తు అంతా చేటలోనే వుంది. పొది చెప్పినా చేటతోనే, చెఱిగినా చేటతోనే, శివా అంటూ ఎగరపోసినా చేటలోనే—అటువంటి చేటను మేం నమ్మాం!" అని వాళ్ల వాదం. నిజమే కోటి విద్యలు కూటి కొఱకే! చేట కొకళ్లు నమ్మేరు, కోట కొకళ్లు నమ్మేరు.

"హరిహరీ నారాయణాది నారాయణా!
కరుణించి మమ్మేలు కమలలోచనుడా!"

వెన్నెల పుచ్చ పువ్వుల్లా కాస్తూ వుంది కార్తీకమాస శుక్లపక్ష త్రయోదశో చతుర్దశో అనుకుంటాను ఆ రాత్రి ఒక అవిశె చెట్టు ఊరు బయట రోడ్డు కవల ఊళ్ళోయిళ్లమధ్య ఖాళీలో ఎత్తెత్తుగా తెల్ల తెల్లగా కొన్ని రేకు లిల్లాగ కొన్ని రేకు లల్లాగ వెడుతూంటే గాలి వూగుతూ, పువ్వు లెట్టుకు జొట్టు సరుదుకుంటూ వున్న మత్తకాశినిలా వుంది దానికి అనతి దూరంలో మఱ్ఱిచెట్టు ఒకటి ఎఱ్ఱటి పళ్లు కలిగి ముదురాకు పచ్చితో మిలమిలమంటూ వుంది. ప్రకృతి ఎంతో రంజకంగా వుంది పక్షికి కూడా ఆ గడియప్పుడు నిద్రే! నిద్ర తప్పిస్తే కల!

నేను పైన వివరించానే, ఆ దంపతులు నివసించడానికి ఇల్లు లేదు వాకిలి లేదు ఊరికే బాటసారుల్లా ఈ పై నుంచి నిరంతరము నడుస్తూ ఉండవలసిందే. ఎక్కడైనా ఆగితే దురాక్రమణ చేస్తున్నారని అక్కడే వారిని పట్టుకునేరు.

అక్కడకు చాలాసేపు వాళ్లు అలాగే తిరిగేరు చేత చేట చీపురు పుచ్చుకొని పెళ్ళాం, పగిలిపోయిన కుండపెంకు పుచ్చుకొని మగడు ఆ మురుగు కాలవమీద వంగొంటూ, ఈ మురుగు కాలవవద్ద వంగొంటూ, ఏదో కడిగినట్టు, వడపోసినట్టు పాటుపడ్డారు. కాని ఎంతసేపు అని పాటుపడగలరు? వాళ్ళు ఒక ఘడియ పాటైనా నిదురించాలి ఎక్కడో ఒక చోట. "ఇల్లిల్లే! పాలమిల్లే!" అరవం ఇంత అప్రయత్నంగా వ్రాశాను అంటే ఆ దంపతులు అరవలని వేరే చెప్పక్కరలేదు అంతేకాకుండా భారత్ యూనియన్ అంతా ఒకే జాతి! అందువల్ల వాళ్ళను వెంటాడించ బుద్ధి అయింది నాకు. కాని నేను మాత్రం ఎంత దూరమని వాళ్ళను వెంటాడించగలను? నేను వాళ్లను అలంత దూరంలో వదిలాను. వళ్లు మరి ఏమైనారో నాకు కనబడలే!

అయితే కథకు కనబడతారు. కథకు కన్నూ వస్తాయి! కాళ్లూ వస్తాయి! ఒక్కొక్కప్పుడు!

వాళ్ళున్నారే ఆ దంపతులిద్దరూ ఆలా ఆలా పూర్ణోద్రిక్తపు మహా వెన్నెల్లో ఆ అవిసెచెట్టును చేరుకోగలిగారు ఆ రాత్రి. అవిసెచెట్టు మాను అట్టే స్థలము ఆక్రమించదు దానివో దురాక్రమణ కాబోదు. దాని క్రింద పడేశారు రాత్రి రెండో ఝాం వేళ తమ కుండ పెంకు, పాత చీపురు, చేట. అంతేగా వారి సామాను? వాళ్లిదరిసు తల వెండ్రుకలు తప్పిస్తే విశేషించి చెప్పదగ్గ దేమీ లేదు! తల వెండ్రుకలు దిరిసు అనుకుంటే, కావు సహజమైనవే అని లోకం అంగీకరిస్తే తగువే లేదు వాళ్లకు దాచుకో దగ్గదేమీ లేదనే చెప్పవచ్చు.

మగవాడొక గోచి పెట్టుకొన్నాడు. ఆడది ఒక చిఱ్ఱబాసి ఏకండీచీర కప్పుకుంది. ఇద్దఱూ కళ్ళు మూతలడిపోతున్నాయేమో పడుకున్న పాళంగా నిద్దరట్టిపోయింది. ఎక్కడ ఏ సామాను పడేసికున్నది వాళ్ళ మతికానలే! ఒకసారి తలగడకోసం ఇసుకకట్టు కాబోలు వాడు చెయ్యి విసిరేడు. అది వత్తిగిలి గుత్తి అందించింది.

అదే సమయమప్పుడు ఆ అవిశెచెట్టుమీద రెండు రామచిలకలు వాలాయి. తెల తెల వాఱి పోతూవుంది. ఏటి ఎఱ్ఱ అరుణోదయం అవుతూవుంది తూర్పుంపు తిన్నగా చిలకలకు కనిపించాయి పాలవల్లిని వేలాడుతూ వున్నట్టు అవిసెపూగుతులు చెట్టున వేలాడుతూ. ఆ చిలకలు రెండూ ఆ పువ్వుల్ని క్రిందకు రాలేటట్టు ముక్కుల్తో పొడిచాయి వృంతాల్లోకి పువ్వులు రాలి క్రిందకు పడి యీ నిద్రపోతూన్న ఇద్దర్నీ, ఈ మనుష్య దంపతుల్ని కప్పివేసినాయి. పై చిలుకలు కూడా చూడలేక పోయినాయి అనుకొంటాను ఆ నగ్న స్వరూపాన్ని.

మనుష్య రూపాలు నఖశిఖపర్యంతము పూర్తిగా కప్పడిపోయినాక, పట్ట పువ్వులు ఆ మనుష్యులయొక్క చేటను, చీపురును, ముంతగను కప్పి పారేశాయి! ఇంతలో దండిగ తెల్లారింది పదిమంది పోగు బడ్డారు. 'పాపం! వీళు ఉండడానికి వీడు లేక చల్లో పడి చనిపోయినారులాగుంది!" అని ఒకళ్లు అంటే, ఒకళ్లు "ఇన్నాళ్ళూ అక్రమంగా

(55-వ పేజీ చూడండి)

కవికొండల వేంకటరావు

# ★ దేవదాసి ★

(9- వ పేజీ తరువాయి)

ఎందరెందరో కవులేకలం వాపాదా క్రాంతు లైనారు. అయితే నా జీవితం ఇంతవరకు గొంచమైనా అనురాగజ్యోతి లేక కేవలం అంధకార బంధురమైపోయింది! మీ దర్శనంతో నాలో ఆ వెలుగు మెరిసింది! నా కదే చదివేలు! మ జీవితా వ చేతికి దొరికి నప్పుడు వట్టి గుంటకరాళ్ళ కోసం లేనిపోని ఈ అప వాదులన్నీ నాకేల? ఈ యుద్ధప్రళయాని కంతటికీ నేనే కారణమని అబాలగోపాలము అన్నెందు కౌడి పో తు తో నా లి? నేని భోగభాగ్యాలతోను, సుమ్కారవాలతోను ఈ దేవదాసీవృత్తితో సుఖానాగా విసిగిపోయాను. మీ పాదదాసిగా నాకింత ఆశ్రయ మి స్తే చాలు! నా కదే మహాభాగ్యము! నామాట మన్నించండి!" అని ఆమె గద్గద స్వరంతో ఇక మాట్లాడలేకపోయింది. ఇక అతనేమున దానికి పాలుపోక ఒక్క నిట్టూర్పు విడిచి వెట్టాడు.

ఆమె అతని ముఖచ్ఛాయ గమనించి ఎంతో సంతోషంతో లేచి నిలబడింది.

అత డామె వైపుచూస్తూ మళ్ళి నిట్టూర్పి "ఏమైతేనేం! చివరికి నీవే జయించావులే! నీ ఇష్ట ప్రకారమే కానీ!" అన్నాడు.

వెంటనే ఆమె ద్వారం దాకా నడిచి పోయి ఎంతో ఆప్యాయంగా జయాజీవుని వైపు చూసి—

"అమ్మయ్యా! ఈ క్షణంతో నా ప్రతిజ్ఞ నెరవేరిపోయింది.!" అన్నది.

"ఏదీ ఇంతవరకు అది నెరవేరలేదు కదా!"

"కళ్యాణిని వివాహమైపోగానే ఆ ప్రత్యక్షంగా గౌడరాజ్యానికి ఉత్తరాధికారులు మీరేకదా!"

"అవును. నీవన్నది చాలావరకు యథార్థమే! అయితే నీ కోరికవల్లనే గౌడరాజ్యం నాకు స్వగతమైనది. ! అందువల్ల గౌడ రాజ్యం జయించినది నీవేకాని నేను కాదేమో!"

"కాని ముమ్మొందుగా నన్ను జయించిన వారు మీరే! అందువల్ల మీరైనా చిట్ట చివరికి నా ప్రతిజ్ఞ నెరవేరింది!"

అన్నది నవ్వుతూనే. జయాజీవుడు నామె వాక్చాతుర్యంలో అంతరార్థం గ్రహించుకొని తటాలున లేచి ద్వారందగ్గరకు వెళ్ళి ఆమెను కౌగలించుకున్నాడు. ఆమె కొంతసేపు అతనిపట్టు తప్పించుకోబోయినట్లు నటించింది. తరవాత "అదిగో కమల! ఎందుకో ఈవైపు వస్తున్నది.!" అని అవైపు చూపించింది. నిజంచరన్న అట్టువైపు చూశాడు! అక్కడ కమల కనిపించలేదు! కనిపించకు

"అందుకే అన్నాను ఈ ప్రేమ" అని చెప్పి అతని పరధ్యానం అవరా యాతుగొని తటాలున అతని కౌగిలి విడిపించుకొని తొందర తొందరగా లోపలికి వెళ్ళిపోయింది.

తరవాత జయాజీవ చక్రవర్తి కళ్యాణి దేవిని పట్టమహిషిగా అంగీకరించిన వార్త అంచెలమీద మహోత్సాహనికి, జయంత సేనునికీ చేరిపోయింది. ముందువాడు సంధి ప్రకారం జయాజీవుని వైవాహిక పుండ్ర వర్ధన నగరంలో ప్రవేశించాయి. అటు పిమ్మట అచిరకాలంలోనే కళ్యాణిదేవి జయాజీవుల వివాహంకూడా జరిగిపోయింది. వివాహానంతరం కాశ్మీరపట్టమహిషి. కళ్యాణి దేవి దాసదాసీ పరివారంతో భర్తృగవానికి తరలిపోయింది. వెను వెంటనే నవరత్నమాలిక కూడా తన పరివారాలతో కాశ్మీరదేశానికి వెళ్ళిపోయింది.

ఇక కమలకూడా ఆమెతో కలిసి వెళ్ళి పోయిందని వేరే ప్రత్యేకంగా వ్రాయ నక్కరలేదుగదా! —సమాప్తం. ★

# వైతరణిలో
# బంగారు ఇసుక

(10 వ పేజీ తరువాయి)

ఈ స్థలం అక్రమించుకొని మమ్మల్ని కానీ లేకుండా చనిపోతున్నావు దేవరు?" అని యిల్లా ఆ గుమిగూడిన వారులు అనుకో సాగారు.

చట్ట ప్రకారము కటుకోకటి కట్టి, వాళ్ళ ద్దర్నీ దహనవధించాల పోలీసులు పంచాయితీ చేసి, చలికి చచ్చిపోయినారని తీర్మానించి. తరువాత వాళ్ళ ఆ సిపాయి ఎంత వెదకినా ఆ చీపురు, ఆ మందిగ, ఆ చేటి తప్ప ఏమీ కనిపించలేదు, వాటినికూడా ఆ యిరువురి యొక్క దహనక్రియలకు ఆహుతి చేస్తూ పరిపూర్ణ భస్మం కావించారు.

ఇగక్కడ్నుంచి ప్రజాశీరం ఆ అడివి చెట్టు పడగొట్టి అదంతా సమస్థలం చేయ దానికి మొదలు పెట్టారు. క్రింద పడివున్న వాటి నరుల తెర్వేర్ని తొల్లి గ్రోసి మూడారు ఒకరూలరు. దులిపారు ఒక్క ఒక్క మెడ ఎదో ఆదుర్దా అంతలో తొంచి. ఆ తృత్యులరొక్క అరా అరా మంచులోను నుండి విచారి వస్తున్నది, మెలుస్తూ ఇక ఇరుక రేణువు, రెండోది యిసుక రేణువే! మూడోది యిసుకరేణువే! మెలువు గీటు గీసి పరీక్షిస్తే అవన్నీ బంగారు యిసుకరేణువులు. ఆ బంగారు యిసుకరేణువు తెల్లవచ్చాయి. ఆ స్థూలకేమలనా! ఆ కొత్తగా నాటిన చిలకలా! ఆ చనిపోయిన వాళ్ళ కృషి ఫలితమేనా! ఇది లేకుండా ప్రశ్నగా మిగిలిపోయింది.

> గ్రహస్థు:— ఇదిగో ఈ గుడ్డ చూడు, ఎలా పాడు చేశావో?
>
> చాకలి:— దీని కేమండీ నిక్షేపంలాంటి దోవతెర. పాడుచేశానంటారేమిటి?
>
> గ్రహస్థు:— దారుణం! ఇది మొన్న నేను కొనుక్కున్న పంచె!

వెళ్ళి రాకపోతాయా చిలకలని మర్నాడు దాకా చెట్టును ఆక్రమించి చూడారుకాని, మర్నాడు చిలకలు రాల్చిన ఆ ఫూలను ఆ ప్రజ లేకపోయింది. నిన్నటి చిలకలు మరి రావని ఒక నిర్ధారణకు వస్తూ ఆ అడివి చెట్టు అడివిచెట్టు అంతా కూకేలా గొడ్డళ్ళ కొట్టారు కూలీలు! గర్భమని చెట్టు కూలింది.

కాని వెలుతురుకు బదులు చీకటికమ్మింది, తొలిదొత్త. ఆ చీకటిగుండా ఆకాశంకేసి చూస్తే అది అంతా కొంతసేపు అతి నల్లగా కనుపట్టి రెండు తెల్లనిగీతలమధ్య మళ్ళీ నల్లని ప్రవాహంలో కనిపించింది, నల్లని తోకలా మెలికలు తిరిగి నడుస్తూ. పోలిక్కంటే తాచులాగుంది కాని దాని కడుపులో మొసళ్ళు, తేళ్ళు, తిమింగిలాలు ఇంకా ఎన్నో క్రూరతరమైన అగాధపతి


# కలవరపడు స్త్రీలకు!



"కుమారి" (మాత్రలు) మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. చింతలునవసరం

వెల (సాదా) రు. 3/-
(స్పెషల్) 5/-
(ఎక్స్‌ట్రా స్పెషల్) 8/-
పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.

స్టాకిస్టు: Indo Medical supplies

No. 3, Pauliappan st, Seven wells Madras - 1.

# అధైర్య పడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టరు రత్నంసన్స్, (Estd 1904)

సులతానుబజారు బిల్డింగ్స్-హైదరాబాద్-2.

(దక్కన్)

బ్రిటిష్ రచయిత రడ్యార్డ్ కిప్లింగ్‌కు ఒక అమెరికన్ ఒకసారి ఇలా వ్రాశాడు: "మీరు మీ రచనల్ని డాలర్‌కు ఒక మాట చొప్పున అమ్ముకుంటున్నారని విన్నాను. ఒక డాలర్ పంపిస్తున్నాను. మచ్చుకి పంపించవలసింది"

కిప్లింగ్ ఆ డాలర్ జేబులో వేసుకుని "థాంక్స్" అని జవాబు వ్రాశాడు.

రెండు వారాల తరవాత ఆ అమెరికన్ మళ్లీ వ్రాశాడు: "మీరిచ్చిన జవాబు సంగతిని రెండు డాలర్లకి అమ్మేశాను. లాభంలో మీ వాటాగా పోస్టేజి మినహా నలభైఅయిదు సెంట్లు పంపుతున్నాను. స్వీకరించండి."

## వైతరణిలో బంగారు ఇసుక

కృపాలు అన్నీ ఉన్నాయి. బంగారం ఉంది వెండీ ఉంది. లోహాలు అన్నీ వున్నాయి చెప్పొద్దూ! కేలి వెడుతున్నవానిలా కొన్ని, తైలం కళపెళా కాగుతూంటే అందులో కొట్టుమిట్టాడేవానిలా కొన్ని, కోరలు పెంచుకొన్నవి, కోరలు సాచుకొన్నవి వున్నాయి. ఇన్నింటినీ తప్పించుకు అడ్డంగా అస్తమానం తెల్లనిగోవు ఒకటి ఈ ఒడ్డునుంచి ఆ వొడ్డుకు ఏ అపాయం ఏ మొగమాటం లేకుండా నిర్మలంగా నడచిపోతూ వుంటుంది. దానితో కట్టుకు ఆత్మలు చచ్చిపోయిన వాళ్ల ఆత్మలు అవతల పారంకనేరు. అల్లాగ అనేక ఆత్మలు దాటుచున్న వ్యవహారకాండ గోచరింపసాగింది. ఆ తోక ఆ పట్టుకోవడంలో ఈ ఆత్మలు చేసే పని ఏమిటా అంటే ఇటూ అటూ చెసకూడదు ఏ జంతువును చూచికాని, ఏ జాతిని చూచికాని, ఏ మోళీ చూచికాని, ఏ జాళువా చూచికాని! ఆ కొట్టుకొచ్చే నీళ్లే వైతరణి! ఆ నీళ్లల్లో మెలికలు తిరిగి కొలికిలు తెగి, కోతలుపడి ఘాతలు పడి నురుగు అయ్యే బంగారం అంతా యేమవుతుంది?

కొట్టుకు కొట్టుకు వచ్చి వచ్చి చివరకు తనతోక తానుతినే పాములా అయిపోయి చుట్టచుట్టలుగా పెద్ద పెద్ద బంగారపుటిసుక మేటలు వేస్తూ అదోరకం చిలకలకు నివాసస్థానమై యుంటుందట నది అంతా. నేను మాత్రం చూచానా! పేరు విన్నాను. వైతరణి!

ఆ చిలకలు ఒక్కొక్కప్పుడు తమ పుట్టు రెక్కలమీద ఎగిరి నదిని దాటుకొచ్చి ముల్లోకాలు విహరించడం కద్దు కాని కొట్టి పారేసిన చెట్టు మరి మొలవదు. కన్నుకు పటిన కుళ్ళంక మతి తెలవదు. అందరూ కోరేరు వైతరణిలో బంగారు ఇసుక కాని ఆ యిరువురుకే దక్కింది అనేరు. ★

## న్యూఢిల్లీ లేఖ

(4-వ పేజీ తరువాయి)

సౌరాష్ట్రలోని సోమనాథ దేవాలయ ప్రాముఖ్యాన్ని కూడా ఎవరూ శంకించగూడదు. సోమనాథాలయాన్ని మరమ్మతు చేయించడము మతసంబంధమైన చర్య అయితే, అరక్షిత క్షేత్రమైన జుమా మసీదుపై డబ్బు ఖర్చు చేయడం కూడా మతసంబంధమైన చర్యయే.

జుమా మసీదు చారిత్రక క్షేత్రమే. కాని దాని రక్షణ బాధ్యత మరొక ప్రభుత్వ సంస్థది. ఇక ఆ మసీదు పరిసరాలు ఢిల్లీ నగరానికి సిగ్గుచేటుగా ఉంటాయన్న సంగతి ఎవరూ కాదనరు. జుమా మసీదు యాజమాన్య సంఘం దానిచుట్టూ అసహ్యమైన కట్టడాలు కట్టించింది. ఈకట్టడాలను చిన్న చిన్న అంగడిదార్లకు అద్దెలకిచ్చింది. ఇవి అన్నీ శుభ్రం చేయడం ఒక సమస్య.

కనుక జుమా మసీదుకు సంబంధించి సంత వరకూ చేయవలసిన దేమిటంటే అరక్షిత క్షేత్రాల రక్షణ బాధ్యత పురావస్తు శాఖకు అప్పగిస్తూ పూర్వపు శాసనాన్ని సవరించడమే.

* * *

డా॥ బి. ఆర్. అంబేద్కర్ ఈమధ్య మరొక సంచలనం కలిగించారు. ఆయన ప్రకటించిన కరపత్రం చిన్నదయినా శక్తివంతమైనది. మహారాష్ట్రులు అది చదివి హృదయశోధన చేసుకోదగినది. డా॥ అంబేద్కర్ మహారాష్ట్రులై ఉండికూడా, బొంబాయి నగరం ప్రత్యేక రాష్ట్రంగా ఉండాలని సలహా యివ్వడం ముఖ్యంగా గమనించదగినది. దాన్ని సంయుక్త మహారాష్ట్రలో కలిపి వేయడం ద్వారా, గుజరాతీ, మార్వారీ పెట్టుబడి దారులను తోడలగొట్టడం వలన బొంబాయికి నష్టం కలుగుతుందని ఆయన మహారాష్ట్రులను హెచ్చరించారు. బొంబాయిని ప్రత్యేకంగా ఉంచడంవలన అది ఇంకొక మహారాష్ట్ర ప్రాంతంగా ఉండడమే కాక, దానివలన మహారాష్ట్రులకు కూడా లాభం చేకూరుతుందని ఆయనవాదన. దక్షిణ భారతాన్ని ముక్కలు చెక్కలుగా చేసి, ఉత్తర భారతాన్ని ఏకఖండం చేసే రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘం సలహాను కూడా ఆయన విమర్శించారు. డా॥ అంబేద్కర్ మంచి స్వతంత్రాలోచన గలమనిషి. బూజు దులిపినట్లు దులిపివెయ్యడంలో సిద్ధహస్తుడు. ★

మేనేజరు:— "ఏమండీ ఇవ్వాళ ఆఫీసు కింత ఆలస్యంగా వచ్చారేం?"

గుమాస్తా:— "ఏంలేదండి. ఇవ్వాళ పొద్దున ఎనిమిదింటి దాకా మెలుకువ రాలేదండి. అంచేత......"

మేనేజరు:— "ఏమిటి, మీరు ఇంటిదగ్గిరకూడా నిద్రపోతారా?"


15 జ్యూయల్సు చేతిగడియారం రు. 5



స్విస్ తయారీ. 15 జ్యూ. అసలు చేతి గడియారం. 16 సం॥ ల గ్యారంటీ. ధర రు. 5. పోస్టేజీ రు. 1/8- అదనం.

Swiss Watch Suppliers
P. B. 1392, (A, P. M )Delhi.

ఖాతాదార్లు తమఅడ్రెస్ ఇంగ్లీష్‌లో వ్రాయాలి

దాంపత్య రహస్యము

ఇది అసలు కొక్కోక గ్రంథము. పటములతో 254 పుటలుగలది. రు 2/- పోస్టు ఖర్చు అ. 12, D.S. మిత్రా & కో., 26 బీటు, సాకారుపేట మద్రాసు1.


Printed and Publish)d for Nageswara Rao Estates Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.